# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 20, 2023 | JANAGAON | పేజీలు : 12 PAGES






## ఎర్రబెల్లి, కడియంకు బీ ఫారాలు

**సీఎం కేసీఆర్ చేతులమీదుగా అందుకున్న పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థులు**

దేవరుప్పుల/స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19: పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి సీఎం కేసీఆర్ గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో బీ ఫారాలు అందించారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ స్థానిక శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు.



పోతారంలో వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

- అన్ని వర్గాలకు అందిన సంక్షేమ ఫలాలు
- సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి దూరం
- జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- తరిగొప్పుల మండలంలో రెండోరోజు ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

8

రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తరిగొప్పుల మండలం సోలిపురం, పోతారం, అక్కరాజుపల్లి, మర్యాపురం, నర్సాపురం, అబ్దుల్‌నాగారం గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించగా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో గురించి పల్లా వివరించారు. సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, గులాబీ కండువాలు కప్పిఆహ్వానించారు. శుక్రవారం జనగామ మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. *- తరిగొప్పుల, అక్టోబర్ 19*



బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్, చిత్రంలో చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్సీ పోచంపల్లి, ఎంపీలు దయాకర్, కవిత

# కాంగ్రెస్ షో అట్టర్ ఫ్లాప్

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆరు హామీలు ఎందుకు అమలు చేయడం లేదు
- రాహుల్ గాంధీ మాటలు హాస్యాస్పదం
- మేడారం జాతరకు జాతీయ హోదా ఇప్పుడు గుర్తుకొచ్చిందా?
- విభజన హామీలపై పార్లమెంట్‌లో ఎప్పుడైనా మాట్లాడారా?
- కాంగ్రెస్ తెచ్చిన పోడు చట్టంతో గిరిజనులకు అన్యాయం
- ఢిల్లీ నాయకుల నిర్ణయాలు గల్లీ ప్రజలకు అవసరం లేదు
- కేసీఆర్ పాలనలోనే ములుగు ప్రాంతం అభివృద్ధి
- ములుగులో గులాబీ జెండా ఎగురవేస్తాం
- విలేకరుల సమావేశంలో మంత్రి సత్యవతిరాథోడ్
- రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ పర్యటన
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- హాజరైన చీఫ్ విప్ దాస్యం, ఎంపీలు పసునూరి, కవిత

IV

## రాహుల్, ప్రియాంక గాంధీల ములుగు పర్యటనకు ఆదరణ కరువు

కాంగ్రెస్ ములుగు సభ అట్టర్ ఫ్లాప్ అయిందని, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకా గాంధీల మాటలకు ప్రజల నుంచి కనీసం స్పందన కూడా లభించలేదని స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ ఎద్దేవా చేశారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీలు దయాకర్, కవితతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఢిల్లీ నేతల మాటలను గల్లీ ప్రజలు విశ్వసించరని, అరవై ఏళ్లు ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ కనీసం రామప్ప ఆలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పుడు అధికారదాహంతో జాతీయ హోదా కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదమని, విభజన హామీలపై ఏనాడైనా రాహుల్ గాంధీ, రేవంత్ మాట్లాడారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలోనే ములుగు ప్రాంతం అభివృద్ధి చెందిందని, ఈ సారి ఇక్కడ గులాబీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ ములుగులో పర్యటించారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. - హనుమకొండ, అక్టోబర్ 19

## కార్యకర్తలే కథానాయకులు కావాలి

పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలి



పెద్దవంగరలో బీఆర్ఎస్ కార్యకర్తల దిశ నిర్దేశ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు, రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు

- పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఎన్నికల టూరిస్టులను నమ్మొద్దు
- ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పరగూడెం, వడ్డెకొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు

8

## ఓటరు ఎపిక్ కార్డుల ముద్రణకు చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య
- జాయింట్ సెక్రెటరీతో గూగుల్ మీట్



గూగుల్ మీట్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

8